## నేటితో బొగ్గు నాణ్యతా వారోత్సవాలు పూర్తి



వారోత్సవాల ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 14 : సింగరేణి సంస్థ వ్యాప్తంగా ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది కూడా నవంబర్ 9వ తేదీన ప్రారంభమైన బొగ్గు నాణ్యతా వారోత్సవాలు బుధవారంతో ముగియనున్నాయి. ఈ ఏడాది మార్కెట్‌లో మన బొగ్గు.. నాణ్యతతోనే నెగ్గు అనే నినాదంతో సంస్థ వ్యాప్తంగా నాణ్యతే ప్రగతికి ప్రామాణికం.. దాని పరిరక్షణే అందరి బాధ్యత అంటూ సంస్థవ్యాప్తంగా అవగాహన కల్పిస్తూ ప్రచారం చేశారు. అన్ని ఓసీలు, బొగ్గు గనులు, వివిధ డిపార్ట్‌మెంట్ల వద్ద బొగ్గు నాణ్యతకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వాల్‌పోస్టర్లు, ఫ్లెక్సీల ద్వారా యాజమాన్యం ప్రచారం చేసింది. సింగరేణి సంస్థ గత 130 సంవత్సరాలుగా విద్యుత్ ఉత్పాదన సంస్థలకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేస్తూ దక్షిణ భారతదేశంలోనే అగ్రగామి బొగ్గు సంస్థగా నిలిచింది. ప్రస్తుతం సింగరేణిలో నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం కోసం రెండు సర్ఫేస్ మైన్‌లను వాడుతున్నారు. ఇల్లెందు ఏరియా కోయగూడెం ఓసీ2లో ఒకటి, మణుగూరు పీకేఓసీ4లో మరో మైన్ ఉంది. సాంకేతిక పరిజ్ఞానం వల్ల తక్కువ మందం కలిగిన వివిధ గ్రేడ్‌ల బొగ్గును తీయడం వల్ల బొగ్గు నాణ్యత తగ్గకుండా ఉంటుంది.

### నాణ్యతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

నాణ్యతా పర్యవేక్షణ కోసం బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాలను అనుసరించి ఆన్‌లైన్ యాప్ మానిటర్, ఆష్ ప్రోబ్, ఆగర్ సాంప్లర్ లాంటి అధునాతన పరికరాలను కొనుగోలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. బొగ్గు సరఫరాలో కనీసం 85 శాతం గ్రేడ్ సాటిస్‌ఫాక్చన్ సాధించేందుకు మన సీహెచ్‌పీలు, మైన్‌లను మూడు కేటగిరిలుగా నిర్ణయించారు. 85శాతం పైగా గ్రేడ్ సాటిస్‌పాక్షన్ ఉన్న మైన్‌లు, సీహెచ్‌పీలు, ఏ కేటగిరి గాను, 50–85 శాతం మధ్య గ్రేడ్ సాటిస్‌ఫాక్షన్ ఉన్నచో బీ కేటగిరిగాను, 50 శాతం కంటే తక్కువ గ్రేడ్ సాటిస్‌ఫాక్షన్ ఉన్న మైన్‌లు, సీహెచ్‌పీలను సీ కేటగిరిగాను నిర్ణయించింది. సీ అండ్ బీ కేటగిరిలు మైన్‌లు, సీహెచ్‌పీల మీద తక్కువ దృష్టి ఉంచి వాటిని ఏ కేటగిరిలోకి తెచ్చేందుకు కలిసి కట్టుగా ప్రయత్నం చేస్తున్నారు.

## 'బంగారు తెలంగాణ- రైతు రాజ్యం' ఆవిష్కరణ

పాల్వంచ, నవంబర్ 14 : టీఎస్‌ఆర్‌టీసీ రిటైర్డ్ ఉద్యోగి, రైతు అయిన పాల్వంచకు చెందిన బొందుల శేషగిరి బంగారు తెలంగాణ- రైతు రాజ్యం పుస్తకాన్ని మంగళవారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఉద్యమ సమయంలో ఉద్యమకారుడుగా పనిచేసిన ఆయన అనేక కార్యక్రమాల్లో తెలంగాణ సాధించుకున్న తర్వాత రైతు రాజ్యం తెచ్చిన కేసీఆర్‌కు కోటి వందనాలు అంటూ ఈ రైతు రాజ్యం పుస్తకాన్ని ఆయన రచించారు. రైతులకు ప్రస్తుతం అందుతున్న సౌకర్యాలు, ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులు తదితర వాటిపై పుస్తకాన్ని రచించినట్లు ఆయన తెలిపారు.

## కార్మిక వాడలో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

రామవరం, నవంబర్ 14 : కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్, గౌతంపూర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓట్లు వేసి వనమాను గెలిపించాలని కోరారు. ఇప్పుడు అందుతున్న సంక్షేమ పథకాలతోపాటు ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు, గ్యాస్‌బండ రూ.400 అందాలన్నా, ప్రతి ఇంటికి రూ.5 లక్షల బీమా, తెల్లకార్డుపై ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం అందాలాన్న మళ్లీ బీఆర్‌ఎస్ రావాలన్నారు. కార్యక్రమంలో అజీజ్‌ఖాన్, ఉమర్, సంకుబాపన అనుదీప్, నిమ్మల సాగర్, ఎండీ రజాక్, నరేందర్, ఐహిమద్ యాకయ్య, ధన్బాద్ సర్పంచ్ రాందాస్, యువజన సంఘం నాయకులు బాచీ, బుచ్చయ్య పాల్గొన్నారు.

రామవరం, నవంబర్ 14 : కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. రామవరంలోని ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. వీరభద్రం, గోపు కుమారస్వామి, రాజయ్య, నటరాజ్, వల్లాల శంకర్ పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ కోటా ఉపయోగించుకోవాలి

రామవరం, నవంబర్ 14 : వచ్చే ఏడాది జనవరి 2024న జరగనున్న జేఈఈ మెయిన్స్‌కు హాజరయ్యే ముస్లిం విద్యార్థులు ఈడబ్ల్యూఎస్ కోటాలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్‌పాషా మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కోటా కింద దరఖాస్తు చేసుకుంటే 10శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని, మరింత సమాచారం కోసం 8520860785 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

# పకడ్బందీగా ఎన్నికల నియమావళి



గుండాల: చెక్‌పోస్టును పరిశీలిస్తున్న స్వప్న సర్కార్



మణుగూరు: స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న హరికిషోర్

గుండాల, నవంబర్ 14: ఎన్నికల నిబంధనావళిని పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించిన పోలీస్ అబ్జర్వర్ స్వప్న సర్కార్ (పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతా డీఐజీ) అన్నారు. గుండాలలోని చెక్‌పోస్టును మంగళవారం పరిశీలించారు. కట్టు దిట్టమైన భద్రతతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, గుండాల సీఐ రవీందర్, ఎస్సైలు కిన్నెర రాజశేఖర్, జీవన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాల పరిశీలన

మణుగూరు టౌన్, నవంబర్ 14: పినపాక నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్‌జైన్‌తో కలిసి మంగళవారం మణుగూరులో ఎన్నికల ప్రత్యేకాధికారి ఎస్.హరికిషోర్ పర్యటించారు. మణుగూరు జడ్పీ హైస్కూల్‌లోని స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించారు. పీవీ కాలనీ ఏరియాలోని పోలింగ్ కేంద్రాలైన సింగరేణి పాఠశాలను, సింగరేణి రిక్రియేషన్ క్లబ్‌ను పరిశీలించారు.

# సందడిగా పిల్లల పండుగ..!



మణుగూరు టౌన్: బ్రైట్ మైండ్స్ హైస్కూల్‌లో..



మణుగూరు టౌన్: ఎక్సలెంట్ పాఠశాలలో..

మణుగూరు టౌన్, నవంబర్ 14: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పిల్లల పండుగ (బాలల దినోత్సవం) మంగళవారం సందడి సందడిగా జరిగింది. పట్టణంలోని ఎక్సలెంట్ హైస్కూల్, బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్, మాంటిస్సోరి, ఎస్‌ఆర్‌కే హైస్కూల్‌లో ఫ్యాన్సీ డ్రెస్, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు.

అశ్వాపురం, నవంబర్ 14: స్థానిక రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో పిల్లలు మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయుడు దొడ్డా రమేష్, ఉపాధ్యాయులు గీత, జ్యోతి, మమత, గీత, కల్పన, కార్తికేయ, రుదా, గౌతమి, నాగమణి, ఉదయశ్రీ పాల్గొన్నారు.

సారపాక, నవంబర్ 14: సారపాకలోని బ్రిలియంట్ విద్యాసంస్థల్లో చైర్మన్ బీఎన్‌ఆర్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలు బహుమతులు అందుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మణుగూరు టౌన్: ఎస్‌ఆర్‌కే పాఠశాలలో..



అశ్వాపురం: రవీంద్రభారతి పబ్లిక్ స్కూల్‌లో..



సారపాక: ఫ్యాన్సీ డ్రస్ పోటీలో పాల్గొన్న చిన్నారులు



పినపాక: ఈబయ్యారంలోని రాధిక హైస్కూల్‌లో..

## చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం



సహాయం అందిస్తున్న ఫౌండేషన్ బాధ్యులు

అశ్వాపురం, నవంబర్ 14: తలసేమియాతో బాధపడుతున్న అశ్వాపురానికి చెందిన ఆరేళ్ల చిన్నారి మురికిపూడి యన్విత వైద్య ఖర్చులకు గౌతమి స్ఫూర్తి ఫౌండేషన్ బాధ్యులు మంగళవారం ఆమె తండ్రి నాగరాజుకు రూ.10వేలు అందజేశారు. మోకాలు శస్త్ర చికిత్స చేయించుకున్న చివిటిగూడెం గ్రామస్తుడు సత్యనారాయణకు రూ.10వేలు ఇచ్చారు. కె.సోమయ్య, నాగరాజు, ఎ.వెంకట్రావు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం



ఈబయ్యారంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పినపాక, నవంబర్ 14: బీఆర్‌ఎస్ అభ్యర్థి రేగా కాంతారావును గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఈబయ్యారం గ్రామ అధ్యక్షుడు బూర రమేష్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. కరపత్రాలు పంచారు. ముల్లంగి వెంకటరెడ్డి, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, నాసర్ రెడ్డి, కృష్ణారెడ్డి, గుండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సభ విజయవంతం.. అందరికీ కృతజ్ఞతలు

అశ్వాపురం/సారపాక, నవంబర్ 14: బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురంలో ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన బీఆర్‌ఎస్ శ్రేణులకు, ప్రజలకు ఆ పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి వేర్వేరు ప్రకటనల్లో కృతజ్ఞతలు తెలిపారు. సభ విజయవంతానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు చేసిన కృషి అమోఘమని పేర్కొన్నారు.

## 'దళితబంధు' హామీపై హర్షం

అశ్వాపురం, నవంబర్ 14: పినపాక నియోజకవర్గంలో దళితబంధును పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై మండలంలోని దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మాలమహానాడు జిల్లా కార్యదర్శి కాల్వ సంసోన్, బీఆర్‌ఎస్ మండల ప్రచార కార్యదర్శి గడకారి రామకృష్ణ. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్‌కుమార్ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు మేకల భాస్కర్, పిట్టా శ్రీను పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ

పినపాక, నవంబర్ 14: మత్స్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం చెరువుల్లో చేప పిల్లలను ఎంపీవో వెంకటేశ్వరరావు వదిలారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలన్నారు.

## ఉషు పోటీల్లో పతకాలు

ఖమ్మం సిటీ, నవంబర్ 13: ఈ నెల 10,11 తేదీల్లో మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో అండర్–17, 19 విభాగాల్లో రాష్ట్ర స్థాయి ఉషు పోటీలు జరిగాయి. జిల్లాకు చెందిన ఐదుగురు క్రీడాకారులు ప్రదర్శన కనబరిచి పతకాలు సాధించారు. 36 కేజీల విభాగంలో సుశాంత్ (బ్రౌంజ్), 48 కేజీల విభాగంలో భరత్ (సిల్వర్), 56 కేజీల విభాగంలో అభిలాష్ (బ్రౌంజ్), 76 కేజీల విభాగంలో రాకేష్ (సిల్వర్), 80 కేజీల విభాగంలో అజయ్‌కుమార్ (బ్రౌంజ్) పతకాలను గెలుచుకున్నారు. వారిని జిల్లా యువజన క్రీడల అధికారి సునీల్‌రెడ్డి, కోచ్ పరిపూర్ణా చారి పాల్గొన్నారు.

## ఐటీ హబ్‌లో ఉచిత శిక్షణ

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 13: ఖమ్మంలోని ఐటీ హబ్‌లో లెర్నెట్ స్కిల్స్ అనే సంస్థ ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నదని మేనేజర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగులు, హోటల్ మేనేజ్‌మెంట్ వైపు ఆసక్తి ఉన్న వారు వివరాలకు 9182004549లో సంప్రదించాలని కోరారు.

## కాళోజీ వర్ధంతి

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 13: ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతిని సోమవారం నగరంలోని ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ జాకీరులాల, తెలుగు విభాగాధిపతి డాక్టర్ రమేష్, బివిరెడ్డి, ఏ సాంబశివరావు, అనురాధ, రవికుమార్, లక్ష్మీకాంతం, కిరణ్‌కుమార్, ఎంవీ రమణ, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## ఎంపీ నామా వాహనం తనిఖీ

కూసుమంచి, నవంబర్ 13: బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు వాహనాన్ని కూసుమంచి మండలం నాయకన్‌గూడెం వద్ద ఉన్న చెక్‌పోస్టులో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. పోలీసులకు నామా సహకరించడంతో తనిఖీలు చేసిన తరువాత నామా ఖమ్మం వెళ్లారు.